# కేనోపనిషత్తు

– డా. అంబడిపూడి వేంకట రాధేశ్యామ్

**ఉపోద్ఘాతము :**

కేనోపనిషత్తు సామవేదానికి సారం. సామవేదానికి సంబంధించిన తలవకారమనే బ్రాహ్మణంలోని తొమ్మిదో అధ్యాయం అవటంవల్ల దీన్ని తలవకారోపనిషత్తని, బ్రాహ్మణోపనిషత్తని కూడా అంటారు. 'కేన' శబ్దంతో ఈ ఉపనిషత్తు ఆరంభించటంవల్ల దీనికి 'కేనోపనిషత్తు' అనే పేరు వచ్చింది. 'కేన' అంటే దేనిచేత అని అర్థం. ఈ ప్రపంచానికి మూలకారణమేమిటి? అనే మీమాంసతో ఆరంభమవుతుంది. జీవితం చరితార్థమయ్యేందుకు సాధించవలసిన పరతత్త్వమేది అనే నిర్ణయంతో ముగుస్తుంది. ఇది నాలుగు భాగములుగా విభజింపబడి, మొదటి భాగమునందు 9 మంత్రములు, రెండవ భాగమునందు 5 మంత్రములు, మూడవ భాగమునందు 12 మంత్రములు, నాలుగవ భాగమునందు 9 మంత్రములు కలిగియున్నది.

**ఓం ఆప్యాయన్తు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః**
**శ్రోత్రమథో బలమింద్రియాణి చ సర్వాణి ।**

**సర్వం బ్రహ్మౌపనిషదం మాహం బ్రహ్మనిరాకుర్యాం మామా**
**బ్రహ్మ నిరాకరోదనిరాకరణ మస్త్వనిరాకరణం మేస్తు ।**

**తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సన్తు తే మయి సన్తు ॥**

నా అవయవాలు శక్తివంతాలగుగాక. నా వాక్కు, ప్రాణాలు, కళ్ళు, చెవి, అన్ని ఇంద్రియాలు శక్తివంతాలగుగాక. బ్రహ్మం నన్ను నిరాకరింపకుండుగాక. నా నిరాకరణం బ్రహ్మలో లేకుండుగాక. బ్రహ్మనిరాకరణం కనీసం నాలో లేకుండుగాక.

ఉపనిషత్తుల్లో చెప్పబడిన ఉత్తమగుణాలు ఆత్మ నిరతుడైన నాయందు నిలుచుగాక. నాయందు ఆ సకల ధర్మములు నెలకొనుగాక!

## మొదటిభాగము

మనం పలికే పలుకులు, మన మనస్సులో మెదిలే ఆలోచనలు, మనకు వినిపించే ధ్వనులు, మనలను కదిలించి నడిపించే ప్రాణశక్తి ఇవన్నీ మనకు ఎలా లభించాయి? మానవశరీరంలో ఇంత మహత్తరమైన చైతన్యం ఎలా ప్రవేశించింది? దీన్ని ప్రసాదించింది ఎవరు? ఎవరి చైతన్యం చేత ఈ ప్రాణం ఇలా ప్రసరిస్తున్నది? అనే ప్రశ్న పరంపరలతో ఈ ఉపనిషత్తు ఉపక్రమిస్తుంది.

ఈ ప్రశ్నలకు సమాధానంగా 'చెవులకు చెవి, మనస్సుకు మనస్సు, వాక్కుకు వాక్కు, ప్రాణానికి ప్రాణం, నేత్రానికి నేత్రం అయిన మూలవస్తువు ఒకటి ఉన్నదని సూత్రప్రాయంగా చెప్పి ఆ మూలవస్తువును సాక్షాత్కరించుకునేందుకు ఈ మన వాక్కు చాలదు. మన మనస్సు దానిని ఊహించలేదు. మన దృష్టి అంతవరకు ప్రసరించలేదు. ఆ పరమ రహస్యం మనకు అంత సులభంగా తెలియదు. అతీతమై ఉండుటయే కారణము. సకల చరాచరసృష్టిలో ఉన్న ప్రాణికోటిని స్పందింపజేస్తూ నశ్వరమైన శరీరంలోనే అవినశ్వరంగా, అవిచ్ఛిన్నంగా, అభిన్నంగా ఉన్న ఈ పరమ చైతన్యమే బ్రహ్మ అని ఈ ఉపనిషత్తులోని మొదటి ఎనిమిది మంత్రాలు సోదాహరణంగా వివరిస్తాయి.

## రెండవభాగము

అయితే, అంతమాత్రంచేత 'బ్రహ్మపదార్థం నాకు తెలిసిపోయిందని భ్రమింపరాదని రెండో భాగం ఆరంభమవుతుంది. మనకు తెలిసిన విషయం చాలా స్వల్పం. అది కూడా సమగ్రంగా తెలుసని చెప్పేందుకు వీలులేదు. మనలోనే దాగియున్న ఆ సత్యాన్ని మనం సమగ్రంగా సాక్షాత్కరించుకోలేము. ఆ సూక్ష్మతత్త్వాన్ని గురించి

నిశితంగా ఆలోచించి అమృతాయమానమయిన ఆ సనాతనతత్త్వాన్ని అవగాహన చేసుకొన్నవాడు దానిలో లీనమైపోతాడు. తనదనుకొన్న ఘనతను చేయూతగా చేసుకొని అతడు తన్ను చేరుకొనేందుకు కావలసిన సామర్థ్యాన్ని సేకరించు కుంటాడు. ఆ సామర్థ్యంతో అతనికి వస్తుజ్ఞానం (విద్య) ఏర్పడుతుంది. ఈ అవగాహన (విద్య) మర్త్యుడయిన మానవునికి అమరత్వం ప్రసాదిస్తుంది.

కాని, ఈ జ్ఞానమంతా ప్రాణమున్నప్పుడే గ్రహించాలి. ప్రాణవంతమైన ఈ శరీరం ఈ సమస్త జ్ఞానానికి ఆధారం. ఆధారం నశించిన తరువాత సాధించగలిగినది ఏమీలేదు. అందువల్ల ప్రాణికోటిలో ప్రసరించి ప్రేరేపిస్తున్న పరమాత్మస్వరూపాన్ని సాక్షాత్కరించుకొనేందుకు శరీరధారులందరూ సర్వకాల సర్వావస్థలయందు అప్రమత్తులై ప్రయత్నించాలి అని అయిదు మంత్రాల్లో ఉపదేశిస్తూ రెండవభాగం ముగుస్తుంది.

ఆ తర్వాత ఈ సత్యాన్ని నిరూపించే ఒక చిన్న కథ మరి రెండుభాగాల్లో వివరింపబడినది. దేవదానవ యుద్ధంలో దేవతలు గెలచి, ఆ విజయము తమ స్వంతమని గర్వితులయ్యారు. సకల విజయ సంధాత అయిన సర్వేశ్వరుడు వాళ్ళకు నిజం తెలియపరచేందుకు ఒక యక్షునిరూపంలో అక్కడ ప్రత్యక్షమవుతాడు. ఆ యక్షుడెవడో తెలుసుకొనేందుకు దేవతలు ప్రయత్నిస్తారు. మొదట అగ్నిని పంపుతారు. అగ్ని యక్షుని దగ్గరకు వెళ్ళగానే, ఆ యక్షుడు 'నీ వెవరవని' అగ్నిని అడుగుతాడు. తాను అగ్నినని చెప్పగానే 'నీవేమి చేయగల వని' యక్షుడు మరో ప్రశ్న వేస్తాడు. తాను ప్రపంచంలోని పదార్థాలనన్నిటినీ క్షణంలో దహించగలనని అగ్నిదేవుడు సమాధానం చెపుతాడు. అప్పుడాయక్షుడు ఒక గడ్డిపోచను ముందు వేసి 'దీన్ని కాల్చగలవేమో చూడు' అంటాడు. అగ్ని తన బలమంతా ప్రయోగించి ఆ గడ్డిపోచను కాల్చేందుకు ప్రయత్నించగా అది కాలలేదు. అవమానపడిన అగ్నిదేవుడు తిరిగివస్తాడు.

ఆ తర్వాత దేవతలు వాయుదేవుణ్ణి పంపుతారు. అతడుకూడా యక్షుడు వేసిన ప్రశ్నలకు సమాధానంగా తాను వాయుదేవుడనని, తాను సర్వవ్యాపి అని, తనకు అన్నింటిని ఎగురవేసే శక్తి కలదని చెపుతాడు. ఒక గడ్డిపోచను అతని ముందువేసి ఆ యక్షుడు 'దానిని ఎగురవేయగలవేమో చూడు' అని వాయువునడుగుతాడు. అగ్నివలె వాయువు కూడా ప్రయత్నించి విఫలుడై తిరిగి వెళ్ళిపోతాడు. చివరకు ఇంద్రుడే స్వయంగా వస్తాడు. అతన్ని చూడగానే యక్షుడు మాయమై. ఆ స్థానంలో సుందర సాధ్వీమణి హైమవతి దర్శనమిస్తుంది. ఆమెను హైమవతియైన ఉమగా భావించి ఇంద్రుడామెను యక్షుని గురించి ప్రశ్నిస్తాడు. ఆ యక్షుడే మీ కారకత్వశక్తికి మూలకారకుడైన బ్రహ్మ అని ఆమె వివరించి చెపుతుంది. పరబ్రహ్మను ప్రత్యక్షంగా చూచిన దేవతలు తాము ధన్యులమని పొంగిపోయారు. రెప్పపాటులో మెరపులా మెరసిన పరబ్రహ్మను స్పృశించుట వలన ఇంద్రుడు ఇతర దేవతలను అధిగమించాడు.

ఆ కథ అంతటితో ముగిసిపోతుంది. క్షణంలో విద్యుత్కాంతిలా వెలిగి మళ్ళీ పరమవ్యోమంలో విలీనమైపోయిన పరబ్రహ్మను కళ్ళార చూడటం ఆధిదైవతమైన అనుభూతి. ఆ స్వరూపాన్ని చిన్మయాకాశంలో సంకల్పరూపంలో నిలుపుకొని కొలిచి తరించటం ఆధ్యాత్మికమైన సాధన. జీవనవనాన్ని తపోవనంగా మార్చగలిగిన మనోవనం ఆ మహావనం. ఆ తత్వాన్ని సాక్షాత్కరించుకొన్న తపస్వి సకల చరాచరసృష్టికి ఇష్టుడవుతాడు.

తపస్సు, నిగ్రహం, కర్మనిష్ఠ ఇవి బ్రహ్మజ్ఞానానికి ఆధారములు. వేదవేదాంగాలు, సత్యము ఆ బ్రహ్మజ్ఞానానికి నివాసస్థానము. ఈ ఉపనిషత్తుని తెలుసుకొన్నవాడు పాపాన్ని తొలగించుకొని ఆనందస్వరూపమైన బ్రహ్మలో ప్రతిష్ఠితుడు అవుతాడు అనే ఉపదేశముతో ఈ ఉపనిషత్తు సమాప్తమగుచున్నది.

స్వస్తి

# కేనోపనిషత్

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ సర్వాణి ।
సర్వం బ్రహ్మౌపనిషదం మాఽహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ
నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం మేఽస్తు ।
తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు ।

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

ఓం కేనేషితం పతతి ప్రేషితం మనః కేన ప్రాణః ప్రథమః ప్రైతి యుక్తః ।
కేనేషితాం వాచమిమాం వదంతి చక్షుః శ్రోత్రం క ఉ దేవో యునక్తి ॥ ॥ 1 ॥

శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనో యద్ వాచో హ వాచం స ఉ ప్రాణస్య ప్రాణః ।
చక్షుషశ్చక్షురతిముచ్య ధీరాః ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవంతి ॥ ॥ 2 ॥

న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మనః ।
న విద్మో న విజానీమో యథైతదనుశిష్యాత్ ॥ ॥ 3 ॥

అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి ।
ఇతి శుశ్రుమ పూర్వేషాం యే నస్తద్వ్యాచచక్షిరే ॥ ॥ 4 ॥

యద్వాచాఽనభ్యుదితం యేన వాగభ్యుద్యతే ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥ ॥ 5 ॥

యన్మనసా న మనుతే యేనాహుర్మనో మతం ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥ ॥ 6 ॥

యచ్చక్షుషా న పశ్యతి యేన చక్షూంషి పశ్యతి ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥ ॥ 7 ॥

యచ్ఛ్రోత్రేణ న శృణోతి యేన శ్రోత్రమిదం శ్రుతం ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥ ॥ 8 ॥

యత్ప్రాణేన న ప్రాణితి యేన ప్రాణః ప్రణీయతే ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥ ॥ 9 ॥

**ఇతి కేనోపనిషది ప్రథమః ఖండః**

## ద్వితీయ ఖండః

యది మన్యసే సువేదేతి దభ్రమేవాపి నూనం త్వం వేత్థ బ్రహ్మణో రూపం ।
యదస్య త్వం యదస్య దేవేష్వథ ను మీమాంస్యమేవ తే మన్యే విదితం॥ ॥ 1 ॥

నాహం మన్యే సువేదేతి నో న వేదేతి వేద చ ।
యో నస్తద్వేద తద్వేద నో న వేదేతి వేద చ ॥ ॥ 2 ॥

యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః ।
అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం ॥ ॥ 3 ॥

ప్రతిబోధవిదితం మతమమృతత్వం హి విందతే ।
ఆత్మనా విందతే వీర్యం విద్యయా విందతేఽమృతం ॥ ॥ 4 ॥

ఇహ చేదవేదీదథ సత్యమస్తి న చేదిహావేదీన్మహతీ వినష్టిః ।
భూతేషు భూతేషు విచింత్య ధీరాః ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవంతి ॥ ॥ 5 ॥

**ఇతి కేనోపనిషది ద్వితీయః ఖండః**

## తృతీయ ఖండః

బ్రహ్మః దేవేభ్యో విజిగ్యే తస్యః బ్రహ్మణో । విజయే దేవా అమహీయంత ॥ ॥ 1 ॥

త ఐక్షన్మాస్మాకమేవాయం విజయోఽస్మాకమేవాయం మహిమేతి ।
తద్ధైషాం విజజ్ఞౌ తేభ్యో హ ప్రాదుర్బభూవ తన్న వ్యజానత కిమిదం యక్షమితి॥ ॥ 2 ॥

తేఽగ్నిమబ్రువంజాతవేద ఏతద్విజానీహి కిమేతద్యక్షమితి తథేతి ॥ ॥ 3 ॥

తదభ్యద్రవత్తమభ్యవదత్కోఽసీత్యగ్నిర్వా
అహమస్మీత్యబ్రవీజ్జాతవేదా వా అహమస్మీతి ॥ ॥ 4 ॥

తస్మిన్ స్తువై కిం వీర్యమిత్యపీదం సర్వం దహేయం యదిదం పృథివ్యామితి ॥ ॥ 5 ॥

తస్మై తృణం నిదధావేతద్దహేతి ।
తదుపప్రేయాయ సర్వజవేన తన్న శశాక దగ్ధుం స తత ఏవ
నివవృతే నైతదశకం విజ్ఞాతుం యదేతద్యక్షమితి ॥ ॥ 6 ॥

అథ వాయుమబ్రువన్వాయవేతద్విజానీహి కిమేతద్యక్షమితి తథేతి ॥ ॥ 7 ॥

తదభ్యద్రవత్తమభ్యవదత్కోఽసీతి వాయుర్వా
అహమస్మీత్యబ్రవీన్మాతరిశ్వా వా అహమస్మీతి ॥ ॥ 8 ॥

తస్మిం స్త్వయి కిం వీర్యమిత్యపీదం సర్వమాదదీయం యదిదం పృథివ్యామితి ॥ ॥ 9 ॥

తస్మై తృణం నిదధావేదదాదత్స్వేతి
తదుపప్రేయాయ సర్వజవేన తన్న శశాకాదాతుం స తత ఏవ
నివవృతే నైతదశకం విజ్ఞాతుం యదేతద్యక్షమితి ॥ ॥ 10 ॥

అథేంద్రమబ్రువన్మఘవన్నేతద్విజానీహి కిమేతద్యక్షమితి తథేతి
తదభ్యద్రవత్తస్మాత్తిరోదధే ॥ ॥ 11 ॥

స తస్మిన్నేవాకాశే స్త్రియమాజగామ బహుశోభమానాముమాం
హైమవతీం తాంహోవాచకిమేతద్యక్షమితి ॥ ॥ 12 ॥

**ఇతి కేనోపనిషది తృతీయః ఖండః**

**చతుర్థ ఖండః**

సా బ్రహ్మేతి హోవాచ బ్రహ్మణో వా ఏతద్విజయే మహీయధ్వమితి
తతో హైవ విదాంచకార బ్రహ్మేతి ॥ ॥ 1 ॥

తస్మాద్వా ఏతే దేవా అతితరామివాన్యాన్దేవాన్యదగ్నిర్వాయురింద్రస్తే
హ్యేనన్నేదిష్ఠంపస్పర్శుస్తే హ్యేనత్ప్రథమో విదాంచకార బ్రహ్మేతి ॥ ॥ 2 ॥

తస్మాద్వా ఇంద్రోఽతితరామివాన్యాన్దేవాన్స
హ్యేనన్నేదిష్ఠం పస్పర్శ స హ్యేనత్ప్రథమో విదాంచకార బ్రహ్మేతి ॥ 3 ॥

తస్యైష ఆదేశో యదేతద్విద్యుతోఽవ్యద్యుతదా ఇతీన్న్యమీమిషదా ఇత్యధిదైవతం ॥ 4 ॥

అథాధ్యాత్మం యదేతద్గచ్ఛతీవ చ మనోఽనేన
చైతదుపస్మరత్యభీక్ష్ణంసంకల్పః ॥ 5 ॥

తద్ధ తద్వనం నామ తద్వనమిత్యుపాసితవ్యం స య ఏతదేవం వేదాభి
హైనంసర్వాణి భూతాని సంవాంఛంతి ॥ ॥ 6 ॥

ఉపనిషదం భో బ్రూహీత్యుక్తా త ఉపనిషద్బ్రాహ్మీం వావ త
ఉపనిషదమబ్రూమేతి ॥ ॥ 7 ॥

తస్యై తపో దమః కర్మేతి ప్రతిష్ఠా వేదాః సర్వాంగాని సత్యమాయతనం॥ ॥ 8 ॥

యో వా ఏతామేవం వేదాపహత్య పాప్మానమనంతే స్వర్గే
లోకే జ్యేయే ప్రతితిష్ఠతి ప్రతితిష్ఠతి ॥ ॥ 9 ॥

**ఇతి కేనోపనిషది చతుర్థః ఖండః**

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ సర్వాణి ।
సర్వం బ్రహ్మౌపనిషదం మాఽహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ
నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం మేఽస్తు ।
తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు ।

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి కేనోపనిషత్ సమాప్తః**